

బుక్ కీపర్లపై కక్ష సాధింపు ఎందుకు?

- మండల సర్వసభ్య సమావేశంలో వెలుగు ఏపీఎం తీరుపై సభ్యుల మండిపాటు


ఏపీఎం అన్నపూర్ణను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యులు తిరుపతిరావు, చంద్రరావు

రామభద్రపురం: చిరుద్యోగులైన బుక్ కీపర్లపై కక్ష సాధింపు చర్యలెందుకని, వారిని తొలగించేందుకు ఎందుకు ఆసక్తి చూపిస్తున్నారని టీడీపీ రామభద్రపురం ఎంపీటీసీ-2, 3లు వసంతల తిరుపతిరావు, బవిరెడ్డి చంద్రరావులు వెలుగు ఏపీఎంను ప్రశ్నించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఏపీఎం కె.అన్నపూర్ణ నివేదికలు వెల్లడిస్తుండగా, వారు జోక్యం చేసుకుని, తమ దృష్టికి తీసుకురాకుండా బుక్ కీపర్ల తొలగింపు నిర్ణయం తీసుకోవద్దన్నారు. ఐసీడీఎస్ పీవో రాజ్యలక్ష్మి నివేదికలు వెల్లడిస్తుండగా ఎంపీటీసీ వసంతుల తిరుపతిరావు, రొంపల్లి ఎంపీటీపీ బవిరెడ్డి శంకరరావులు లేచి, అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించడం లేదని, ఉదయం 11 గంటలకు కేంద్రాలు తెరుస్తున్నారని ఆరోపించారు. పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పవన్‌కుమార్ నివేదికలు చదువుతుండగా, మామిడివలస టీడీపీ ఎంపీటీసీ మండక తిరుపతినాయుడు లేచి మామిడివలస, నరసాపురంలలో నెలల తరబడి తాగునీరు లేదని, గత మూడు సమావేశాల్లో చెప్పినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదెందుకని నిలదీశారు. ఎలక్ట్రికల్ ఏఈ సత్యనారాయణ నివేదికలు చదువుతుండగా ఎంపీటీసీ బవిరెడ్డి చంద్రరావు లేచి స్థానిక కనిమెరక వీధిలో శిథిలావస్థలోని మూడు విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్అండ్‌బీ ఏఈ ప్రణయ మాట్లాడుతుండగా ఎంపీటీసీ తిరుపతినాయుడు లేచి బూసాయవలస, రామభద్రపురం హైస్కూల్ వద్ద ప్రధాన రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు కోరారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని ఆర్టీసీ అధికారి మల్లికేశ్వరరావు అభ్యర్థించారు. ఈవోపీఆర్డీ మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు వెంట వెంటనే చెల్లించాలని అడిగారు. మండలంలో ఇటీవల తుపాను వర్షాలకు 267 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని ఏవో వెంకటయ్య తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి చర్యలపై కూడా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించాలన్నారు. సమావేశంలో తహసీల్దారు ఎ.సులోచనరాణి, వైద్యాధికారులు దిలీప్‌కుమార్, రత్నదీపక్, హౌసింగ్ డీఈఈ అప్పయ్య, ఇరిగేషన్ ఏఈ వేంకటేష్, హెచ్‌వో మోహనకృష్ణ, జెడ్పీటీసీ ఎ.సరస్వతి, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ బి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.







ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



బొబ్బిలి: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విషయమై ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. కొత్త ఏడాది అందరికీ సుఖసంతోషాలు ఇవ్వాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని కోరారు.

సైబర్ నేరగాడు అరెస్ట్

రాజాం సిటీ: పట్టణంలోని డోలపేటకు చెందిన కురిమేటి వెంకటదేవీ ప్రసాదరావు అనే వ్యాపారిని బురిడీకొట్టించి, డబ్బులు కాజేసిన సైబర్ నేరగాడిని అరెస్ట్ చేసినట్లు రాజాం టౌన్ సీఐ కె.అశోక్‌కుమార్ మంగళవారం తెలిపారు. లోన్ ఫైనాన్స్ ఇప్పిస్తామని వ్యాపారి దగ్గర నుంచి పలు దఫాలుగా డిజిటల్ పే ద్వారా రూ.8,95,900లు నిందితుడు కాజేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును ఓ ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు.. బాధితుడు చెల్లించిన డిజిటల్ పే ఆధారంగా సైబర్ నేరగాడి ఆచూకీ తెలుసుకున్నారు. మెళియాపుట్టి మండలం, వసుంధర గ్రామానికి చెందిన సిరిగిడి ప్రవీణ్ ఈ సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు.

అతడి కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు విజయనగరంలో మంగళవారం పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడిపై తెలంగాణలో నాలుగు, ఆంధ్రప్రదేశ్‌లో ఏడు, ఒడిశాలో రెండు కేసులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం రాజాం కోర్టులో నిందితుడిని హాజరుపరిచామన్నారు. బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. 24 గంటల్లో నిందితుడిని పట్టుకోవడంలో పోలీస్ సిబ్బంది కృషిని సీఐ అభినందించారు.



సాక్షి క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

- టైలరింగ్ వర్క్ షాప్ ఫ్రాంచేంజ్‌గా ఇన్వెస్ట్‌మెంట్ చేసేవారు కావలెను. నెలనెల పనికి తగ్గ ఆదాయం కల్గును. ఫోన్ : 90007 92363, 70936 32399 [V- 823984]
- మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిగ్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 9643010487, 8376089771, 011-25920179 [DA-6124]

WANTED

- విజయనగరం లోకల్ SAI GOLDEN VENTURES వారి నూతన హౌసింగ్ ప్రాజెక్ట్‌కు మార్కెటింగ్ చేయుటకు యువతీ/ యువకులు బిజినెస్, మార్కెటింగ్ స్టాఫ్10, ఆగ్జెంట్1, టీం లీడర్ తప్పనిసరి మంచి ప్రాధాన్యత కలదు.మంచి జీతం భోజనం,డీజిల్ అనుభవం లేనివారికి ట్రైనింగ్ ఇవ్వబడును. cell 7569325969, 9494438532 [S-1244377]
- కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40 వేలు, ఫ్రీ రూం+భోజనం. HYD. 9847197693 [HA-99434]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

వంగర: వ్యవసాయంలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో తట్టికోట కన్నబాబు అన్నారు. మండలంలోని రాజులగుమ్మడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన.. పంటల సాగు, పురుగుమందుల వినియోగంపై పలు సూచనలు చేశారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని తెలిపారు.








సకాలంలో బయోమెట్రిక్ వేయాలి

తెర్లాం: రేషన్ డిపోల డీలర్లంతా రేషన్(సరుకులు)కు సంబంధించి, సకాలంలో బయోమెట్రిక్(వేలిముద్రలు) వేయాలని తహసీల్దారు జి.హేమంత్‌కుమార్ సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సీఎస్‌డీటీ స్వర్ణలత ఆధ్వర్యంలో రేషన్ డీలర్లతో మంగళవారం సమావేశమైన ఆయన.. ప్రతినెలా ఒకటో తేదీ నుంచే ఎండీయూ వాహనాల ద్వారా బియ్యం, ఇతర సరుకుల పంపిణీకి సహకరించాలని కోరారు. రేషన్ పంపిణీలో జాప్యం జరగకుండా చూడాలన్నారు.











మార్చిలో అందుబాటులోకి సీహెచ్‌సీ నూతన భవనం


భవన నిర్మాణంపై సీహెచ్‌సీ వైద్యాధికారితో మాట్లాడుతున్న డీఈఈ నరేంద్ర

బాడంగి: మండల కేంద్రంలో సీహెచ్‌సీ నూతన భవన నిర్మాణం మార్చి నెలాఖరులోగా పూర్తి చేసి, అప్పగిస్తామని ఏపీఎంఎస్ ఐడీసీ డీఈఈ నరేంద్ర తెలిపారు. భవన నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించిన ఆయన.. ప్రస్తుత సీహెచ్‌సీలో రోగులకు సరిపడ పడకలు లేకపోవడంతో రూ.8 కోట్ల నాబార్డు నిధులతో 50 పడకల ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నామన్నారు. అనంతరం వైద్యాధికారి నాగేశ్వరరావుతో ఆస్పత్రి భవన నిర్మాణం, సదుపాయాలపై చర్చించారు.

బీమా సదుపాయం సద్వినియోగం చేసుకోవాలి


రూ.10 లక్షల చెక్కు అందిస్తున్న బ్యాంకు అధికారులు

రాజాం సిటీ: బ్యాంకులు కల్పిస్తున్న బీమా సదుపాయాన్ని ఖాతాదారులంతా సద్వినియోగం చేసుకోవాలని పొగిరి ఏపీజీవీబీ బీఎం ఒమ్మి చంద్రరావు కోరారు. బ్యాంకు ద్వారా బీమా పొందిన ఇరువురికి చెక్కుల పంపిణీ బ్యాంకులో మంగళవారం చేశారు. అదే గ్రామానికి చెందిన కామోదుల అప్పలనారాయణమ్మ భర్త ఇటీవల ప్రమాదంలో మృతి చెందగా, ఆయన ఏపీజీవీబీ ద్వారా ఎస్‌బీఐలో బీమా పాలసీ చేయించుకోవడంతో రూ.10 లక్షల చెక్కు అందించారు. అలాగే సాధారణ మరణం పొందిన పీఎంజేజేబీవై పాలసీదారు కుటుంబ సభ్యుడైన పప్పల గౌరీప్రసాద్‌కు రూ.2 లక్షల చెక్కు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీమా సదుపాయం పొందాలన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ కె.అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

రేగిడి: మండలంలోని బూరాడ గ్రామంలో పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ చేతులమీదుగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కె.అశోక్‌కుమార్, డి. ధర్మారావు, పి.రామినాయుడు, వి.నాగభూషణం, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సంతకవిటి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యూటీఎఫ్-2025 క్యాలెండర్‌ను ఎంఈవోలు బి.శాంతికుమారి, సీహెచ్ భాస్కరరావులు మంగళవారం ఆవిష్కరించారు.

తెర్లాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దారు జి.హేమంత్‌కుమార్ ఆవిష్కరించారు.





ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాజాం: నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విషయమై స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడారు. కొత్త ఏడాది అంతా అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. హంగులు, ఆర్భాటాలు లేకుండా కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, వీలైతే పేదలు, అనాథలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.


డాక్టర్ తలే రాజేష్

నష్టపరిహారం అందించేందుకు చర్యలు

బొబ్బిలిరూరల్: తుపాను వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా మానవవనరుల కేంద్ర సహాయ సంచాలకులు సీహెచ్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని మెట్టవలస, కృష్ణాపురం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించి, పంటలు రక్షించుకోవడంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే అధిక దిగుబడులకు చేపట్టాల్సిన సాగు విధానాలను తెలియజేశారు.

పన్నుల వసూళ్లలో వెనుకంజ ఎందుకు?

బొబ్బిలి: మున్సిపాలిటీ పరిధిలో స్టాంప్ డ్యూటీ, పన్నుల వసూళ్లలో వెనుకంజ ఎందుకు వేస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, కౌన్సిలర్ రాంబార్కి శరత్‌లు అధికారులను ప్రశ్నించారు. మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంతో పాటు బడ్జెట్ సమావేశం మంగళవారం నిర్వహించారు. 2024–25 రివైజ్డ్ బడ్జెట్ నుంచి 2025–26 అంచనా బడ్జెట్‌ను ఆమోదానికి కౌన్సిల్‌లో ప్రవేశపెట్టగా, మున్సిపాలిటీ సమకూరే ఆదాయం, పన్నులపై సభ్యులు చర్చించారు. అనంతరం పలు సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై సభ్యులు సూచనలు, సలహాలు చేశారు.



































